ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అఖిల భారత సేవల అధికారుల వైద్య ఖర్చులు – శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి – వైద్యం నిమిత్తం ఒమేగా ఆసుపత్రి వారు భరించిన రూ. 37,158/- ప్రతిపూర్తి - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి.ఇ) శాఖ

జి.ఓ. ఆర్. టి. సంఖ్య. 813 తేది: 09.04.2019

ఈ క్రింది వాటిని చదవండి:-

1) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 189, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 19-12-2017.
2) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 49, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 20-03-2018.
3) శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారి నుండి అందిన లేఖ నెం. 1/2018 – పేషీ, తేది 10.09.2018.
4) ప్రభుత్వము వారి లేఖ నం.GAD01-PERS0IAS (MERE)/6/2018-SC-E, తేది:11.09.2018 & 29.09.2018.
5) జి.ఓ.ఆర్.టి. సంఖ్య: 364, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 19-02-2019.
6) ఒమేగా ఆసుపత్రి, బంజారా హిల్స్, హైదరాబాద్ వారి నుండి వచ్చిన రూ. 37,158/- విలువ కలిగిన మెడికల్ బిల్లులు తేది: 15.11.2018.
7) ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారి నుండి అందిన మెడికల్ బిల్లుల పరిశీలనా నివేదిక లేఖ నెం. APMR00007905/18/Dr.NTRVST/ EHS/MR/2019, తేది:26.03.2019

****

ఉత్తర్వు:

పై మూడవ నిర్దేశంలోని లేఖననుసరించి, ప్రభుత్వము వారు శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారికి " removal of Overian Tumour" వైద్యము మరియు సర్జరీ కొరకు వైద్య ఖర్చులను భరించుట కొరకు నిరభ్యంతరము ను తెలుపుతూ ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారికి నాల్గవ నిర్దేశము లో ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

2. పై ఐదవ నిర్దేశము లో శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారి వైద్య ఖర్చులకు ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారు భరించిన రూ. 37,158/- విలువ కలిగిన మెడికల్ బిల్లులను ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారికి పంపగా వారు పరిశీలించి వారు రూ. 37,158/- లను వైద్య ఖర్చులకు అర్హత కలిగియున్నట్లు ఏడవ నిర్దేశము లో తెలిపినారు.

3. పై ఒకటవనిర్దేశంలోజారీచేసిన ఉత్తర్వులప్రకారం, శ్రీమతి. సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారికి వైద్యం నిమిత్తం ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారు భరించిన వైద్యఖర్చుల ప్రతిపూర్తిగ (reimbursement of medical expenses) రూ. 37,158/- లు(అక్షరాలా ముప్పది ఐదు వేల నూట యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మంజూరుచేసినది.

4. పై మూడవ పేరాలో మంజూరు చేసిన మొత్తాన్ని, సంబంధిత పద్దు క్రింద ఖర్చు వ్రాస్తూ ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారికి చెల్లించ వలసినదిగా, సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ. చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారిని కోరడమైనది. ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ (హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ప్రైవేటు లిమిటెడ్) వారి బ్యాంకు ఖాతా వివరములు క్రింద తెలుపబడినవి.

ఖాతాదారుని పేరు : హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ప్రైవేటు లిమిటెడ్

బ్యాంకు పేరు మరియు శాఖ : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎస్.ఎం.ఇ.నోమాజిగూడ, హైదరాబాద్.

ఖాతా సంఖ్య : 62120664328.

IFSC కోడ్ : SBIN0020684

5. అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ మంజూరుకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరంలేదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరుమీద జారీచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి:

ఒమేగా ఆసుపత్రి,

ఎం.ఎల్. ఏ. కాలనీ మెయిన్ రోడ్,

రోడ్ నెం.12, బంజారా హిల్స్, హైదరాబాద్- 500034.

సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ.

చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ,

మంగళగిరి(నిజ ప్రతి ఐన మెడికల్ బిల్లులు జతపరచడమయినది.)

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.)